ఫ్రంట్‌లైన్ వారియర్లకు బూస్టర్!

బదిలీలకు పైరవీలు చేస్తే చర్యలు : కేంద్రం

న్యూఢిల్లీ : కేంద్ర సచివాలయ సేవల(సిఎస్ఎస్) కింద పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ అధికారులు బదిలీ కోసం మంత్రులు, పార్లమెంటు సభ్యుల ద్వారా తమ వినతులు ఫార్వర్డ్ చేస్తే చర్య తప్పదని కేంద్రం హెచ్చరించింది. వ్యక్తిగత/వైద్య కారణాలతో అనేకమైన ఇంటర్–కేడర్ ట్రాన్స్‌ఫర్ వినతులు తమకు అందుతున్నాయని సిబ్బంది, శిక్షణ శాఖ(డిఒపిటి)తన ఉత్తర్వులో తెలిపింది. కేంద్ర సచివాలయంలో మిడిల్ లెవల్ పోస్టులను మేనేజ్ చేయడానికే సిఎస్ఎస్‌ను రూపొందించడం జరిగింది. సిఎస్ఎస్ అనేది కేంద్ర ప్రభుత్వ ప్రధానకేంద్రం. కేంద్ర మంత్రులు అధికారులు అందులో ఉంటారు. బదిలీల కోసం రాజకీయపరమై ఒత్తిడి, లేక ఇతర త్రా బయటి నుంచి ఒత్తిడి తేకూడదని కూడా డిఒపిటి పేర్కొంది.

త్వరలో నిర్ణయం వెలువడే అవకాశం

కేంద్రానికి మంత్రి హరీశ్‌రావు లేఖ

మనతెలంగాణ/హైదరాబాద్ : కరోనా కొత్త వేరియంట్లు పుట్టుకొస్తున్న నేపథ్యంలో రెండు డోసుల టీకాలకు అదనంగా 'బూస్టర్ డోస్' అవసరమని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హెల్త్‌కేర్ వర్కర్లు, ఫ్రంట్‌లైన్ వారియర్లు, హైరిస్క్ గ్రూప్ వారికి బూస్టర్ డోస్ వేయడంపై త్వరలో కేంద్రం నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. యాంటీబాడీల పెరుగుదల, రోగ నిరోధక శక్తి పెరుగుదలకు బూస్టర్ డోసులు దోహదం చేస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. వైరస్‌లు రూపాంతరం చెంది బలపడినా బూస్టర్ డోసు రక్షణ కల్పియని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో కరోనా వేరియంట్లను కట్టడి చేయాలంటే తప్పనిసరిగా బూస్టర్ డోసులు అవసరం పడొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముందుగా వైద్యులు, హెల్త్ కేర్ వర్కర్లకు బూస్టర్ ఇచ్చిన తర్వాత వృద్ధులు, ప్రమాదం పొంచి ఉన్న వారికి బూస్టర్ డోసు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ తర్వాత సాధారణ ప్రజలు, ఆరోగ్యవంతులకు ఇవ్వనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రెండు డోసులు తీసుకోవలసిన వారు, అందుబాటులో ఉన్న వ్యాక్సిన్లతో పాటు మూడవ డోసుకు అవసరమయ్యే వ్యాక్సిన్ల ఉత్పత్తి అంశాలను పరిగణలోకి తీసుకొని బూస్టర్ డోసులపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా వ్యాక్సిన్ వేసుకునేందుకు అనేకమంది ముందుకు వస్తున్నా కొన్ని ప్రాంతాల్లో ప్రజలు మాత్రం వ్యాక్సిన్‌పై అవగాహన లేకపోవడంతో పాటు పలు కారణాలతో ముందుకు రావడం లేదు. దీంతో అందరూ వ్యాక్సిన్లు వేసుకునేలా ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాయి.

కేంద్రానికి లేఖ రాసిన మంత్రి హరీశ్‌రావు

హెల్త్‌కేర్ వర్కర్లు, ఫ్రంట్‌లైన్ వారియర్లు, హైరిస్క్ గ్రూప్ వారికి బూస్టర్ డోస్ వేయాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ఇటీవల విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర వైద్యారోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు లేఖ రాశారు. వీరికి రెండో డోస్ వేసి 8 నుంచి 10 నెలలు దాటిందని, వ్యాక్సిన్ తీసుకొని ఎక్కువకాలం అవుతుండటం, కొత్త వేరియంట్లు వస్తుండటాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి బూస్టర్ డోస్ వేయాలని సూచించారు. అలాగే కొవిడ్ టీకా కొవిషీల్ రెండు డోసుల మధ్య వ్యవధిని తగ్గించాలని హరీశ్‌రావు ఆ లేఖలో కోరారు.

రాష్ట్రంలో వేగంగా టీకాలు

రాష్ట్రంలో కరోనా టీకా ప్రక్రియ వేగంగా సాగుతోంది. కరోనా కట్టడికి ప్రధాన అస్త్రమైన టీకా పంపిణీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండటంతో వ్యాక్సినేషన్ ప్రక్రియ నిరాఘాటంగా కొనసాగుతోంది. డిసెండర్ నెలాఖరు నాటికి ప్రతి ఒక్కరికి టీకా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు

వెళ్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి దేశవ్యాప్తంగా కొవిడ్ వ్యాక్సినేషన్ అందుబాటులోకి వచ్చింది. మొదటి విడతలో వైరస్ సోకే ప్రమాదం ఎక్కువ ఉన్నవారికి వ్యాక్సినేషన్ ఇచ్చి, ఆ తర్వాత 18 ఏళ్లు పై బడిన వారికి టీకాలను పంపిణీ చేసి రికార్డు సృష్టించింది. జనాభా ప్రాతిపదికన చూసినా ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్ర ప్రభుత్వం మెరుగ్గా టీకాలు అందించింది. రాష్ట్రంలో ప్రణాళికాబద్ధంగా వ్యాక్సినేషన్ కొనసాగుతోంది. రాష్ట్రంలో శనివారం ఒక్కరోజే 3.7 లక్షల మందికి వ్యాక్సిన్ ఇచ్చారు. రాష్ట్రంలో మొత్తం 2,54,39,131 మంది మొదటి డోస్ తీసుకోగా, 1,33,71,481 మంది రెండు డోసులు పూర్తయినట్లు వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది. మొదటి డోసు తీసుకుని రెండవ డోసు తీసుకోని వారు రాష్ట్రంలో సుమారు 23 లక్షల మంది వరకు ఉన్నట్లు గుర్తించి వారికి వ్యాక్సిన్ వేసేందుకు చర్యలు చేపడుతున్నారు.

ఎపిలో 154 కరోనా కేసులు

మనతెలంగాణ/హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో 30,979 మందికి కరోనా పరీక్షలు చేయగా 154 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. నలుగురు కొవిడ్‌తో మృతి చెందారు. కొవిడ్ వల్ల గుంటూరు జిల్లాలో ఇద్దరు, కృష్ణా, చిత్తూరు జిల్లాలో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందారు. 177 మంది కరోనా నుంచి పూర్తిగా కోలుకున్నారు. ఈరోజు వరకు రాష్ట్రంలో 3,05,70,020 శాంపిల్స్‌ను పరీక్షించారు. ప్రస్తుతం 2,122 యాక్టివ్ కేసులున్నాయి.

పంటల మార్పిడే శరణ్యం

మన తెలంగాణ/హైదరాబాద్ : బాయిల్డ్ రైసు విధానాన్ని కేంద్రమే ప్రవేశపెట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆ విధానం పైనే ఇప్పుడు కేంద్రం పిల్లిమొగ్గలు వేస్తోందని ఆయన మండిపడ్డారు. దీనిపై కేంద్రం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని ప్రభుత్వం పదేపదే డిమాండ్ చేస్తున్నా.. ఇప్పటి వరకు కేంద్రం నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ నేపథ్యంలో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని త్వరగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కేంద్రానిదేనని అన్నారు. కానీ ఈ విషయంలో కేంద్రానిది అవకాశవాద ధోరణిలా కనిపిస్తోందని మండిపడ్డారు. కేంద్రం చేతకాని తనం కారణంగానే రాష్ట్రంలోని రైతులు తీవ్ర ఇబ్బందుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థ మాయలో పడిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నీరుగారుస్తోందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఎంఎల్‌ఎలు మెతుకు ఆనంద్, కాలేరు వెంకటేష్, ఎంఎల్‌సి సురభి వాణీదేవి, మాజీ ఎంఎల్‌సి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎంత పోరాడినా కేంద్రం తన వైఖరి మార్చుకోవట్లేదన్నారు. అందుకే యాసంగిలో రైతులు వరి వేయొద్దని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్రంతో టిఆర్ఎస్ ఎంపిలు పోరాడుతున్నారన్నారు. వాస్తవానికి ధాన్యం కొనుగోళ్లతో రాష్ట్రానికి సంబంధం లేదన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను కేంద్రం చాలా రోజులకు మంజూరు చేస్తోందన్నారు. అయితే రైతులు ఇబ్బంది పడకూడదని రాష్ట్ర ప్రభుత్వం ముందే డబ్బులు చెల్లించేదని వెల్లడించారు.

రైతుల కోసం నిలబడింది ఒక్క టిఆర్ఎస్సే

పంట కోసం రైతులు నిలబడితే....వారి కోసం సిఎం కెసిఆర్ అండగా ఉన్నారన్నారు. రైతుల పక్షాన, వారి సంక్షేమం కోసం నిలబడింది ఒక్క టిఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. కాంగ్రెస్, బిజెపికలు రాజకీయ ప్రయోజనాలు తప్ప రైతుల ప్రయోజనాలు పట్టవని విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పచ్చి అవాస్తవాలు చెప్పారన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్రానికి కేవలం సహకారం మాత్రమే రాష్ట్రం అందిస్తుందన్నారు. ధాన్యం కొనుగోళ్లు, మిల్లింగ్, ఎగుమతి అంతా ఎఫ్‌సిఐదే బాధ్యత అని మంత్రి సింగిరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రం నుండి బియ్యం తరలించాలని పలుమార్లు కలెక్టర్లు, సివిల్ సప్లైస్ శాఖ అధికారులు కేంద్రానికి లేఖలు రాసినా ఇప్పటి వరకు స్పందన రాలేదన్నారు. కేంద్రమే బియ్యం తీసుకపోకుండా.. బియ్యం పంపలేదని రాష్ట్రాన్ని బదనాం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రా రైస్, పారా బాయిల్డ్ రైస్‌కు తేడా తెల్వని వాళ్లు బిజెపి ఎంపిలు కావడం మన దురదృష్టమన్నారు. ఏడేండ్ల కాలంలో అత్యధిక శాతం కేంద్రం కొనుగోలు చేసింది పార్ బాయిల్డ్ బియ్యమేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాంటి కేంద్రం ఇప్పుడు మాటమార్చి వంద శాతం బియ్యం సేకరించమనడం దుర్మార్గమన్నారు. రాజకీయాల కోసం ప్రజలను, రైతులను ఏమార్చే విధానం మంచిది కాదని మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హితవు పలికారు. కొత్త వ్యవసాయ చట్టాలపై రైతులకు కేంద్రం క్షమాపణ చెప్పింది పెదవులతో తప్ప హృదయంతో కాదన్నారు. దేశంలో ప్రతి పక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన ఇప్పటి వరకు ఎలాంటి ఆందోళన చేసిన దాఖలాలు లేవన్నారు. కేంద్రం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాల మీద రైతులే స్వయంగా పోరాటం చేశారన్నారు. పార్లమెంటులో ఇంటా, బయటా పోరాడుతున్నది ఒక్క టిఆర్ఎస్ మాత్రమేనని అన్నారు.

కేంద్రం అసమర్థత వల్లే పంటల మార్పిడి

పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయలేని దుస్థితిలో కేంద్రం ఉందని మంత్రి సింగిరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో కేంద్రాన్ని నమ్మకుంటే రైతులు నిండా మునిగినట్లేనని అన్నారు. కేంద్రం విధానాలు గమనించే పంటల మార్పిడిని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని మంత్రి నిరంజన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వరికి బదులు ఇతర పంటలు వేయాలని సూచించారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు 10 లక్షల ఎకరాలలో కంది సాగు చేశారన్నారు. దీనిని భవిష్యత్‌లో 20 లక్షల ఎకరాలకు, పత్తి కోటి ఎకరాలకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. యాసంగిలో వరి సాగు చేయవద్దు .. ఎలాంటి కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయదన్నారు. యాసంగిలో రైతులు నష్టపోవద్దు అనేది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. ఈ నేపథ్యంలోనే ముందస్తుగా ప్రత్యామ్నాయ పంటలు వేయాలని చెబుతున్నామన్నారు. ఇప్పటికే రైతు వేదిక ల ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు వారికి అవగాహన కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రం చేస్తున్న ప్రకటనలను కొందర తప్పుదారి పట్టించే విధంగా యత్నిస్తున్నారన్నారు. వారి మాటలు నమ్మి రైతులు ఆగం కావద్దు అన్నారు. ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా రాజకీయాలు ఉండాలే కానీ కేంద్రం కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం రాజకీయం చేస్తుందని తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయం ఉజ్వలంగా ఉండాలి, రైతులు సంతోషంగా ఉండాలని టిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వానాకాలంలో అకాల వర్షాల వలన దాన్యం తడిస్తే కూడా కొనుగోలు చేస్తున్నామన్నారు. రంగు మారిన దాన్యంను కొనుగోలు చేస్తున్నామన్నారు. అలాగే రంగు మారిన, తడిసిన దాన్యంకు కూడా మద్దతు ధర కల్పిస్తున్నామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

పెళ్లి బట్టల కోసం వెళ్లి తిరిగి వస్తుండగా కానరాని లోకాలకు

బస్సులో ఉన్న ఐదుగురు ప్రయాణికులకు గాయాలు

మనతెలంగాణ/కోరుట్ల రూరల్ : ఆర్‌టిసి బస్సు కారు ఢీకొనడంతో ముగ్గురు దుర్మరణం చెందిన సంఘటన జగిత్యాల జిల్లా కోరుట్ల రూరల్ మండలంలోని మోహన్ రావుపేట గ్రామ శివారులోని జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం కోరుట్ల పట్టణానికి చెందిన సులేమాన్ జావీద్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలకేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహి స్తున్నాడు. సులేమాన్ జావిద్ తన భార్య సమయ అమ్రీన్‌తో పాటు ముగ్గురు కుమారులు అనాస్, అసీర్(8), అజాన్(5) లు గత మూడు రోజుల క్రితం టిఎస్04ఈడి0999 నెంబర్‌గల కారులో పెళ్లి బట్టల కోసం షాపింగ్ నిమిత్తం హైదరాబాద్ వెళ్లారు. కాగా తిరుగు ప్రయాణంలో జగిత్యాల మీదుగా కోరుట్లకు ఆదివారం వస్తుండగా మెట్పల్లి డిపోకు చెందిన టిఎస్21టి2452 నెంబర్ గల హైర్ విత్ బస్సు 15 మంది ప్రయాణికులతో కోరుట్ల నుండి జగిత్యాల వైపు వెళ్తున్న క్రమంలో మోహన్ రావుపేట గ్రామ శివారులో కారు, బస్సు ఢీకొన్నాయి. దీంతో కారు డ్రైవర్ సాజిద్ అలీ(40), అసీర్(08), అజాన్(05)లు మృతిచెందారు. సులేమాన్ జావిద్, సుమన్ అమ్రీన్, అనాస్‌లకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురిలో ఇద్దరు మృతి చెందడం, మరొ ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అంతే కాకుండా బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది ప్రయాణికుల్లో ఐదుగురికి గాయాలయ్యాయి. సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి డిఎస్పీ రవీందర్‌తో పాటు కోరుట్ల ఎస్ఐ సతీష్ పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ సర్వేయర్స్ అండ్ లాస్ అసెస్సర్స్
CIN: U80902TG2005NPL047675
రిజిస్టర్డ్ ఆఫీస్: 6-1-73, ఆఫీస్ నం. 104 & 106, 1వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్-500004, తెలంగాణ, ఇండియా, టెలిఫోన్: 040-23261072/73.
ఇ-మెయిల్: admin@iiisla.co.in, వెబ్‌సైట్: http://www.iiisla.co.in

13వ వార్షిక సర్వ సభ్య సమావేశ ప్రకటన మరియు ఇ-ఓటింగ్ సమాచారం

04 డిసెంబర్, 2021 తేదీ గల నోటీసులో పేర్కొన్న వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ సర్వేయర్స్ అండ్ లాస్ అసెస్సర్స్ (కంపెనీ) సభ్యుల 13వ వార్షిక సర్వ సభ్య సమావేశం (ఎజిఎం) 27 డిసెంబర్, 2021న సోమవారం ఉ. 11.00 గంటలకు హోటల్ జెన్ వెస్టెర్న్ అశోక, మెట్రోస్టేషన్ దగ్గర, 6-1, 70, లక్డీకాపూల్ రోడ్, లక్డీకాపూల్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500004 మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖచే (ఎంసిఎ) వరుసగా 08 ఏప్రిల్, 2020, 13 ఏప్రిల్ 2020, 05 మే, 2020, 13 జనవరి, 2021 తేదీలనాడు జారీ చేయబడిన సాధారణ సర్క్యులర్ నంబర్. 14/2020, 17/2020, 20/2020 మరియు 02/2021తో చదవబడే కంపెనీల చట్టము 2013లోని నిబంధనలకు అనుగుణంగా వీడియోకాన్ఫరెన్సింగ్/ఇతర ఆడియో విజువల్ సాధనాలు (వీసి/ఓఎవిఎం) ద్వారా కూడా నిర్వహించబడుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సర్క్యులర్‌లను పాటిస్తూ ఎజిఎం యొక్క నోటీసు ఎలక్ట్రానిక్ కాపీలు మరియు వార్షిక నివేదిక 2020-2021 కంపెనీ వద్ద ఇ-మెయిల్ ఐడీలు నమోదు చేసుకొన్న సభ్యులందరికీ పంపబడినవి. ఈ డాక్యుమెంట్లు కంపెనీ వెబ్‌సైట్ https://www.iiisla.co.in మరియు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) వెబ్‌సైట్ https://www.evoting.nsdl.com లపై కూడా లభించును.

సభ్యులు ఎన్ఎస్‌డిఎల్ (రిమోట్ ఇ-ఓటింగ్) ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఎజిఎం నోటీసులో పేర్కొన్న వ్యాపార కార్యకలాపాలపై ఎలక్ట్రానిక్ ద్వారా తమ ఓటును వేయవచ్చును. సభ్యులకు ఇందుమూలముగా ఇలా తెలియజేయబడుతుంది.

1) ఎజిఎం ప్రకటనలో పేర్కొన్న వ్యాపార కార్యకలాపాలు ఎజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ లేదా ఓటింగ్ ద్వారా నిర్వహించబడవచ్చును.
2) రిమోట్ ఇ-ఓటింగ్ 24 డిసెంబర్, 2021న శుక్రవారం ఉ. 09.00 గంటలకు (ఐఎస్‌టి)న ప్రారంభమవుతుంది.
3) రిమోట్ ఇ-ఓటింగ్ 26 డిసెంబర్, 2021న ఆదివారం సా. 05.00 గంటలకు (ఐఎస్‌టి) ముగుస్తుంది.
4) ఎజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా లేదా ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఓటు వేయుటకు అర్హత నిర్ణయించడం కోసం కటాఫ్ తేది 04 డిసెంబర్, 2021.
5) రిమోట్ ఇ-ఓటింగ్‌పై తేది సమయము తరువాత అనుమతించబడదు. రిమోట్ ఇ-ఓటింగ్ పద్ధతి సదరు కాలము మీరిన మీదట ఎన్ఎస్‌డిఎల్‌చే నిలిపివేయబడుతుంది.
6) నోటీసు పంపిన తరువాత కలిగిన వాటాలు ఉండి కంపెనీ సభ్యులు అయ్యే వ్యక్తులు అట్టి రీతిలో లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవచ్చును (కంపెనీ వాటా మూలధనం కలిగి ఉండినట్లుగా ఈ విషయం లేవనెత్తబడదు మరియు కటాఫ్ తేది మరియు నోటీసు పంపే తేది అదే విధంగా ఉంటుంది)
7) సభ్యులు ఈ విధంగా గమనించవలెను: ఎ) రిమోట్ ఇ-ఓటింగ్ పద్ధతి 26 డిసెంబర్, 2021న సా. 05.00 గంటల ఐఎస్‌టి దాటిన తరువాత ఎన్ఎస్‌డిఎల్‌చే నిలిపివేయబడుతుంది. ఒకసారి తీర్మానంపై వేసిన ఓట్లు సభ్యునిచే ఓటు వేసినదిగా ఉంటుంది. సభ్యుడు ఆ తరువాత మార్చుటకు అనుమతించబడదు. బి) ఓటింగ్ కోసం సదుపాయం కూడా ఎజిఎం కాలములో అనుమతించేటట్లు చేయబడుతుంది. వీసి/ఓఎవిఎం సదుపాయం ద్వారా ఎజిఎంకు హాజరై రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మాణాలపై తమ ఓటు వినియోగించని మరియు ఆ విధంగా చేయడం నుంచి నిషేధించబడిన వారు ఎజిఎంలో ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఓటు వేయుటకు అర్హులు. సి) ఎజిఎంలో భౌతికంగా హాజరై రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మాణాలపై తమ ఓటు వేయని మరియు అవిధంగా చేయడం నుంచి నిషేధించబడిన సభ్యులు ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా లేదా ఎజిఎంలో ఇవ్వబడిన విధంగా పోలింగ్/బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయుటకు అర్హులు. డి) ఎజిఎంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓట్లు వేసే సభ్యులు ఎజిఎంకు కూడా హాజరు కావచ్చును. కాని తిరిగి తాము ఓట్లు వేయుటకు అనర్హులు మరియు ఇ) కటాఫ్ తేదీ నాటికి సభ్యుల రిజిస్టర్‌లో తమ పేరు నమోదు చేసుకున్న వ్యక్తులు మాత్రమే ఎజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ లేదా ఓటింగ్ సదుపాయం వినియోగించుకొనుటకు అర్హులు.
8) తమ ఇ-మెయిల్ చిరునామాలు ఇప్పటికే నమోదు చేసుకొని సభ్యులు తమ పేరు సభ్యత్వ నం., ఎజిఎం జరుగుతుంది అని పిలిచే నోటీసు స్వీకరించుటకు ఇ-మెయిల్ ఐడి వార్షిక నివేదిక మరియు ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా పంపబడే అనుమతించదగిన ఇతర డాక్యుమెంట్లు ఇ-మెయిల్‌ను admin@iiisla.co.in (Admin) పంపుతూ దానిని నమోదు చేసుకోవలసిందిగా కోరబడుతున్నారు.
9) ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా ఓటింగ్‌కు సంబంధించిన ఏవేని విధానములు లేదా ఇబ్బందులు ఉన్న సందర్భములో ఎన్ఎస్‌డిఎల్ మిస్ పల్లవి మాత్రే (మేనేజర్), ఎన్ఎస్‌డిఎల్, 4వ అంతస్తు, 'ఎ' వింగ్ ట్రేడ్ వరల్డ్ కర్లా కాంపౌండ్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పరేల్ ముంబయి-400013కు పంపవచ్చును. మీరు టోల్ ఫ్రీ నం. 1800-222-990పై కాల్ చేయవచ్చును లేదా evoting@nsdl.co.inకు అభ్యర్థన పంపవచ్చును.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ సర్వేయర్స్ అండ్ లాస్ అసెస్సర్స్ తరపున
అజయ్ గిరిధర్
డైరెక్టర్
DIN: 08517361
ప్రదేశం: హైదరాబాద్ ఎ2/25, జీవన్ జ్యోతి అపార్ట్‌మెంట్స్, పిటంపుర,
తేది: 04.12.2021 వార్డ్ నెం 72 ఢిల్లీ, న్యూ ఢిల్లీ-110034, ఇండియా

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్, బ్యాంక్స్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్-500095. ఫోన్: 040-23468938, మొబైల్: 6304903700, ఇ-మెయిల్: agmhyde0808@centralbank.co.in

అనుబంధము-4-ఎ
(రూల్ 8(6) నిబంధనలను చూడుము)
తేది: 06.01.2022న స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా ఈ క్రింద తెలిపిన స్థిరాస్తులను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్‌కు)కు తనఖాగానుండు పెట్టగా వాటిని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్, హైదరాబాద్, తెలంగాణ వారి అధీకృత అధికారి లాంఛనముగా స్వాధీనము చేసుకొని వాటికి సంబంధించిన బకాయి మొత్తములను (సెక్యూర్డ్ క్రెడిటార్) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన బకాయి మొత్తం తేదీ: 27.07.2020 నాటికి రూ. 1,90,30,755/- (రూపాయలు ఒక కోటి తొంభై లక్షల మప్పై వేల ఏడు వందల యాభై మాత్రమే)ను + వడ్డీ మరియు ఛార్జీలతో వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన అస్తిని రుణగ్రహీత(లు) & హామీదారు(లు)ల నుండి వసూలు చేసుకొనుటకు "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఎక్కడైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన తేది: 06.01.2022న అమ్మబడును. భాగా/రుణగ్రహీత/బైరెట్టకు & హామీదారులు/తనఖాదారుల పేరు మరియు చిరునామా: వడ్డీ మరియు ఛార్జీలతో కలుపుకొని రుణగ్రహీత(లు) & హామీదారు (లు) ఎవరూలేనందున వారి నుండి బకాయి మొత్తమును వసూలు చేసుకొనుటకు

మెసర్స్ ఎస్.పి.వై. ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్, సర్వే నం. 446 నుండి 449, ఎపిఐఐసి ఉదయమ్‌బూర్, నంద్యాల-518502, కర్నూల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. మెసర్స్ ఎస్.పి.వై. ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిజిస్టర్ ఆఫీస్: ప్లాట్ నం. 188, 24 అంతస్తు, ఎస్‌పిజె హౌస్, ఫేజ్-2, కమలాపురి కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073. శ్రీమతి ఎస్. పార్వతి (శ్రీ ఎస్‌పిజె రెడ్డి యొక్క న్యాయవారసులు) భర్త ఎస్ పి జె రెడ్డి, డోర్ నం. 30-726-డి4-4, బొమ్మలసత్రం, నంద్యాల్, కర్నూల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-518502. శ్రీ సజ్జల శ్రీధర్ రెడ్డి (ఎండి) తండ్రి శ్రీ వెంకట లక్ష్మి రెడ్డి, ఇ.నం. 30-726, డి4-4, బొమ్మలసత్రం గ్రా., మూలసాగరం పోస్ట్, నంద్యాల్ మం., కర్నూల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-518501. మిస్ సజ్జల సుజల (శ్రీ ఎస్‌పిజె రెడ్డి యొక్క న్యాయవారసులు), డోర్ నం. 30-726-డి4-4, బొమ్మలసత్రం, నంద్యాల్, కర్నూల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-518502. శ్రీమతి చేమూరి అరవింద రాణి (శ్రీ ఎస్‌పిజె రెడ్డి యొక్క న్యాయవారసులు) భర్త చేమూరి సుధేర్ శాస్త్రి, డోర్ నం. 30-726-డి4-4, బొమ్మలసత్రం, నంద్యాల్, కర్నూల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-518502. శ్రీ జి.ఎస్. ఫణి రాం చరణ్ తండ్రి శ్రీ కృష్ణ ప్రసాద్, ఇ.నం. 28-1604, నంద్యాల్ టౌన్ & మం., కర్నూల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-518501.

అమ్మబడుటకు ఉద్దేశించిన తనఖా అస్తి వివరములు:

| క్ర.సం. | స్థిరాస్తి వివరణ | రిజర్వు ధర (రూ.